# 'కాంగ్రెస్, బీజేపీలకు గుణపాఠం చెబుతారు'



ప్రచారంలో భాగంగా పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీలో తనకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి



శ్రీబాలాజీనగర్ కాలనీలో ప్రచారంలో పాల్గొన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి

సైదాబాద్, నవంబర్ 24 : బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారానికి ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఐఎస్ సదన్ డివిజన్ పరిధిలోని బాలాజీనగర్, శ్రీబాలాజీ నగర్, ఆదర్శనగర్, శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవటంతో వారందరూ భారీ సంఖ్యలో ఓట్లు వేసి బీఆర్ఎస్‌ను గెలిపిస్తారన్నారు. హ్యాట్రిక్ విజయంతో బీఆర్ఎస్ అధికారంలోకి రావటం ఖాయమని, సీఎంగా కేసీఆర్ బాధ్యతలు స్వీకరించటం తథ్యమన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి పనులే బీఆర్ఎస్‌ని గెలిపిస్తాయన్నారు. కాంగ్రెస్, మతతత్వ బీజేపీలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, వారిని ప్రజలు నమ్మేస్థితిలో లేరని, దీంతో అసత్యాలను ప్రచారం చేస్తూ కాలం వెళ్లదీస్తున్నారని ఆయన విమర్శించారు. ప్రజలపై సానుభూతి లేని వారంతా ఓట్లు వేయాలని కోరటం విడ్డూరంగా ఉందన్నారు. ఓటు ద్వారానే వారికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఒకవైపు వర్షం పడుతున్న లెక్క చేయకుండా గడప గడపకు ఇంటింటికి వెళ్లి కాలనీవాసులందరినీ కలిసి బీఆర్ఎస్ కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాల్సిందిగా సామ సుందర్ రెడ్డి కాలనీవాసులను కోరారు. కార్యక్రమంలో ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి, డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు మెట్టు భాస్కర్‌రెడ్డి, శివ, కార్తీక్, ఇబ్బు, అజీం, డివిజన్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్

మలక్‌పేట, నవంబర్ 24 : అభివృద్ధి, సంక్షేమంలో తెలంగాణ నంబర్‌వన్‌గా నిలిచిందని బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి అన్నారు. వందకు పైగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు పరుస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీ, పోచమ్మ బస్తీ కాలనీల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గ్రేటర్ మాజీ అడ్‌హక్ కమిటీ సభ్యుడు బాబు సుదర్శన్, మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డితో కలిసి శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. తీగల అజిత్‌రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధి బీఆర్ఎస్ ప్రభుత్వంతోనే సాధ్యమని, సంక్షేమం, అభివృద్ధిని జోడెడ్లుగా పరుగులు పెట్టిస్తున్న సీఎం కేసీఆర్‌ను మూడోసారి గెలిపించాలని కోరారు. ప్రజా సంక్షేమంలో తెలంగాణ ముందంజలో ఉందని, అభివృద్ధి చేసే నాయకున్ని ఎన్నుకుంటే ప్రయోజనం కలుగుతుందన్నారు.

## సీఎం కేసీఆర్ విజన్ ఉన్న నాయకుడు

సీఎం కేసీఆర్ మంచి విజన్ ఉన్న నాయకుడని, 50 ఏండ్లలో జరుగని అభివృద్ధిని కేవలం తొమ్మిదేండ్లలోనే చేసి చూపించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలంటే ప్రతిఒక్కరూ కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. రాష్ట్రం ఏర్పడే నాటికి విద్యుత్, సాగు, తాగునీటి కొరతతో అల్లాడిన రాష్ట్రాన్ని ఐదేండ్లలోనే విద్యుత్ మిగులు రాష్ట్రంగా తీర్చిదిద్దిన ఘనత సీఎం కేసీఆర్‌దన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి, పాత మలక్‌పేట డివిజన్ బీఆర్ఎస్ నాయకులు బాబు సుదర్శన్, నర్సింగ్, చుక్క కృష్ణ, వెంకటేశ్, అమర్నాథ్‌గౌడ్, రాము యాదవ్, పవన్, పొద్దుటూరి ప్రవీణ్, టిన్నుసింగ్, చౌకి రాజేశ్, పారమ్మ పాల్గొన్నారు.



పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిపల్ కాలనీలో కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని అభ్యర్థిస్తున్న మాజీ కార్పొరేటర్ తీగల సునరితారెడ్డి



తనను గెలిపించాలని కోరుతున్న యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి, ఆయన సతీమణి స్వప్నసుందర్ రెడ్డి



పాత మలక్‌పేట డివిజన్‌లోని మున్సిఫల్ కాలనీ, పోచమ్మ బస్తీ కాలనీల్లో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు బాబు సుదర్శన్‌తో కలిసి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మలక్‌పేట అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డి



శ్రీబాలాజీనగర్ కాలనీలో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్ రెడ్డి



యాకుత్‌పుర బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సామ సుందర్‌రెడ్డి గెలిపించాలని కోరుతూ ఆదర్శనగర్ కాలనీలో గడప గడపకు వెళ్లి ప్రచారం చేస్తున్న ఐఎస్ సదన్ మాజీ కార్పొరేటర్ సామ స్వప్నసుందర్ రెడ్డి

# బలాలను మరోసారి ఆశీర్వదించాలి

మలక్‌పేట, నవంబర్ 24 : మలక్‌పేట నియోజకవర్గాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి పరిచిన ఎమ్మెల్యే అహ్మద్ బలాలను మరోసారి ఆశీర్వదించాలని హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ పాత మలక్‌పేట డివిజన్ ప్రజలను కోరారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎంఐఎం మలక్‌పేట నియోజకవర్గ అభ్యర్థి, ఎమ్మెల్యే బలాలతో కలిసి పాత మలక్‌పేట డివిజన్‌లోని అఫ్జల్‌నగర్, వాటర్ ట్యాంక్, హౌసింగ్ బోర్డు కాలనీ, చున్నూమియా బాడా, సీఐబీ క్వార్టర్స్, అబు బక్కర్ మసీదు, ఆదియా అమ్రీన్ మసీదు, కుతుబ్‌షాహి మసీదు, మూన్‌లైట్ స్కూల్ ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అసదుద్దీన్ ఒవైసీ మాట్లాడుతూ..15 ఏండ్లలో రూ.100ల కోట్లతో రోడ్లు, డ్రైనేజీ, వీధిదీపాలు, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించటంతోపాటు పార్కులు, ప్లే గ్రౌండ్లను అభివృద్ధి పరిచారన్నారు. అన్ని కాలనీలకు కమ్యూనిటీ హాళ్లు నిర్మించారని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించేందుకు ఐటీ టవర్స్‌ను మలక్‌పేటకు తెచ్చారని తెలిపారు. రాబోయే ఐదేండ్లలో 30 వేల మందికి ఉద్యోగాలు లభించనున్నాయని, ఐటీ టవర్స్ రాకతో మలక్‌పేట ప్రాంతంలో ఇండ్లు, స్థలాల రేట్లు, ఇంటి అద్దెలు రెట్టింపు కానున్నాయన్నారు. అందుబాటులో ఉండి అభివృద్ధి చేసే అభ్యర్థి బలాలను గెలిపించాలని ఆయన కోరారు. మరోసారి ఆశీర్వదించి గెలిపిస్తే నగరంలో ఐటీకి మలక్‌పేటను రెండో కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు బలాల తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు షఫీ, కాలనీవాసులు, ఎంఐఎం నాయకులు పాల్గొన్నారు.



చున్నూమియా బాడాలో మాట్లాడుతున్న హైదరాబాద్ పార్లమెంట్ సభ్యుడు అసదుద్దీన్ ఒవైసీ, పక్కన ఎంఐఎం మలక్‌పేట అభ్యర్థి, ఎమ్మెల్యే బలాల

## ఆయుష్‌ను సందర్శించిన బేగంపేట కేంద్రియ విద్యాలయ విద్యార్థులు

సైదాబాద్‌లోని నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియన్ మెడికల్ హెరిటేజ్‌ను శుక్రవారం బేగంపేట కేంద్రియ విద్యాలయ విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు ఆ యుర్వేదం, ఇతర వైద్య విధానాలు, లైబ్రరీ, హర్బల్ గార్డెన్, తాళపత్ర గ్రంథాలు, కాగితపు రాత ప్రతులు, అరుదైన పుస్తకాలపై ఆయుష్ ఇన్‌చార్జి అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ జీపీ ప్రసాద్ అవగాహన కల్పించారు. అదే విధంగా ఔషధ మొక్కలు, ఆడియా, వీడియో విజువల్ గది ప్రత్యేకతలను ఆయన వారికి వివరించి క్విజ్ నిర్వహించారు. విద్యార్థులకు డాబర్ కంపెనీ అం దజేసిన ఫ్రూట్ జ్యూసన్లు, అల్పాహారం అందించారు. కార్యక్రమంలో కేంద్రియ విద్యాలయం ఉపాధ్యాయులు, ఆయుష్ వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. **- సైదాబాద్, నవంబర్ 24**



## రెండు రోజులు ఉచిత ఆరోగ్య శిబిరం

కార్వాన్, నవంబర్24 : లతా మా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విరించి దవాఖాన సహకారంతో సీతారాం బాగ్‌లోని ఆలయంలో ప్రాచీన శ్రీరామ మందిరంలో అక్టోబర్15 న ప్రారంభమైన భారత భాగ్య సమృద్ధి యజ్ఞం నవంబర్ 27న ముగుస్తుంది. ఈ క్రమంలో నెల రోజులకు పైగా ఆధ్యాత్మిక వాతావరణంతో నిండిన ప్రాంగణంలో ఒక మంచి సంకల్పంతో ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించేందుకు నిర్ణయించినట్లు లతా మా ఫౌండేషన్ చైర్మన్ కొంపెల్లి మాధవీ లత తెలిపారు. నవంబర్ 25, 26న రెండు రోజుల పాటు ఉదయం 10 నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు పిల్లలు, పెద్దలు అందిరికీ ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు సూచించారు.

### మాదన్నపేట కూరగాయల మార్కెట్ ధరలు



| కూరగాయలు | కిలో రూ. | కూరగాయలు | కిలో రూ. |
|---|---|---|---|
| ఆలుగడ్డ | 20 | సొరకాయ | 10 |
| టమాట | 24 | క్యాబేజ్ | 12 |
| వంకాయలు | 30 | క్యారట్ | 35 |
| బెండకాయ | 20 | క్యాలీఫ్లవర్ | 20 |
| మిర్చి | 50 | దొండ | 16 |
| గోకరకాయ | 30 | కీర | 20 |
| చిక్కుడు | 50 | దోసకాయ | 16 |
| బిన్నీస్ | 60 | క్యాప్సికమ్ | 35 |
| బీరకాయ | 20 | బీట్‌రూట్ | 20 |
| కాకరకాయ | 20 | | |

ఈ ధరలు నేటి ఉదయం 9.30గంటల వరకు కూరగాయల మార్కెట్‌లో అమలులో ఉంటాయని అధికారులు తెలిపారు